ప్రతిభా పోటీల్లో విజేతలకు బహుమతులు

కలెక్టరేట్, నక్కపల్లి, న్యూస్‌టుడే: చదువుతోపాటు పోటీల్లోనూ రాణించాలని కలెక్టర్ విజయకృష్ణన్ విద్యార్థులకు సూచించారు. గవరపాలెం, చినదొడ్డిగల్లు ఉన్నత పాఠశాలల్లో ఇటీవల నిర్వహించిన వ్యాసరచన, క్విజ్ పోటీల్లో విజేతలకు కలెక్టరేట్‌లో శనివారం ధ్రువ పత్రాలు అందజేశారు. జిల్లా రెవెన్యూ అధికారి సత్యనారాయణ, జిల్లా విద్యాశాఖాధికారి నాగేశ్వరరావు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

★ జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలోని ఈవీఎం గోదాంను కలెక్టర్ విజయకృష్ణన్ రాజకీయ పార్టీల నాయకులతో కలిసి శనివారం తనిఖీ చేశారు. సీసీ కెమెరాల పనితీరు, ప్రధాన ద్వారానికి వేసిన సీళ్లను పరిశీలించి లాగ్ బుక్‌లో సంతకం చేశారు. అనంతరం డీఆర్వో సత్యనారాయణ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ విజయకృష్ణన్

★ **కొత్తూరు (అనకాపల్లి):** అనకాపల్లి మండలం కొత్తూరు ఏఎంఏఏ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ విజయకృష్ణన్ పరిశీలించారు. డీపీవో కిరణ్, ఆర్డీవో శ్రీనివాసరావు, తహసీల్దారు ఆనంద్, ఎంపీడీవో ఆశాజ్యోతి, సీఐ ప్రేమ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి జగదీష్‌కు పలు సూచనలు చేశారు.

మరణంలోనూ వీడని బంధం

గంటల వ్యవధిలో దంపతుల మృతి





రాజారావు, రమణమ్మ పాతచిత్రాలు

రావికమతం, న్యూస్‌టుడే: జీవితాంతం కష్ట సుఖాల్లో ఒకరి కొకరం కలిసి పయనిద్దాం, జీవిత చరమాంకం వరకు తోడునీడగా ఉందామంటూ వివాహ బంధంతో ఒక్కటై ఇన్నాళ్లూ ఎంతో అన్యోన్యంగా బతికిన ఆ దంపతులు కొన్ని గంటల్లో మృత్యు ఒడికి చేరడం స్థానికులను కలచివేసింది. వివరాలిలా.. కొత్తకోటకు చెందిన బుంగా రాజారావు (68), రమణమ్మ (64)లకు 45 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వారికి ముగ్గురు సంతానం. పిల్లలకు వివాహాలు జరిగాయి. అంబేడ్కర్ కాలనీలో నివసిస్తున్న రాజారావు వృత్తి వ్యవసాయం. భార్య రమణమ్మ అందరితో కలుపుగోలుగా ఉండే వారు. రాజారావు రెండు కిడ్నీలు పాడవడంతో విశాఖలోని ప్రైవేటు ఆసుపత్రిలో నాలుగు రోజుల కిందట చేర్చారు. భార్యకు పచ్చకామెర్లు సోకడంతో ఆమె కూడా అదే ఆసుపత్రిలో చేరారు. చికిత్స పొందుతూ రాజారావు శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో మృతి చెందారు. ఆ సమాచారం తెలిసి వేదనకు గురి కావడంతో ఆమె కూడా అదేరోజు రాత్రి 10 గంటల సమయంలో తనువు చాలించింది. గంటల వ్యవధిలో భార్యాభర్తలు మృత్యుఒడికి చేరడం స్థానికులను కలచివేసింది. వారిద్దరికీ శనివారం కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు.

PUBLIC NOTICE

This is to inform the general public that my client intends to purchase the below schedule mentioned property from (1) Sri BODDU KONDALARAO, (2) Sri BODDU SURYA PRAKASH RAO, acquired the schedule property by virtue of Gift Settlement Deeds registered vide Document Nos.535/2011 & 534/2011 in the Office of Joint Sub Registrar, Pendurthi.

Therefore, general public are hereby informed that any person claiming any rights, title or interest in the said property, by way of sale, inheritance, possession, succession, mortgage, lien, lease, gift or otherwise, what so ever over the below scheduled mentioned property, shall intimate the objection in writing to the undersigned with supporting documents thereof within 15 (Fifteen) days from the date of publication of this notice.

If no such claims or objections received by the undersigned within 15 (Fifteen) days, it shall be deemed that none has got any objection with regard to the proposed sale in favour of my client and my client shall obtain regular sale deed. It is further informed that any claim or objection raised after the sale deed shall not be considered and shall be deemed to have been waived and / or abandoned.

SCHEDULE PROPERTY

All that zeroyithi agricultural dry lands measuring Ac.1.386 cents or 0.5609 Hectares comprising of Ac.0.755 cents in LP No.405 (Old Sy. Nos.53-1 & 55-5) and Ac.0.631 cents in LP No.406 (Old Sy. Nos.53-1, 55-5), Khata No.339 & 340, Valimeraka Village & Gram Panchayat, Pendurthi Mandal, Visakhapatnam District and Pendurthi Registration Sub District and bounded by:
ITEM NO.1: AC.0.755 CENTS IN LP NO.405: North: Zeroyithi dry land belongs to Vendee, **South:** Zeroyithi dry land belongs to Vendee, **East:** Water Canal, **West:** Zeroyithi dry land belongs to Vendor No.1 (Item No.2).
ITEM NO.2: AC.0.631 CENTS IN LP NO.406: North: Zeroyithi dry land belongs to Vendee, **South:** Zeroyithi dry land belongs to Vendee and Water Canal, **East:** Zeroyithi dry land belongs to Vendor No.2 (Item No.1), **West:** Zeroyithi dry land belongs to Vendee.

KIRAN KUMAR MOLLI, Advocate
Door No.10-7-72, Srinivas Nagar, Ram Nagar, Visakhapatnam -530003. **Mobile: 8500595959 / 9381787878. Email: advocatekkmolli@gmail.com**



జ్యోతి వెలిగిస్తున్న కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, చిత్రంలో ఎంపీ శ్రీభరత్, నిర్వాహకులు

ఈనాడు-విశాఖపట్నం: బాలల్లో పరనాసక్తిని పెంపొందించడంతో పాటు ఊహాశక్తి, సృజనాత్మకత, స్వతంత్ర ఆలోచనా విధానాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో బీచ్‌రోడ్డులోని హవామహల్‌లో 'వైజాగ్ జూనియర్ లిటరరీ ఫెస్ట్' ఏడో ఎడిషన్ శనివారం సందడిగా ప్రారంభమైంది. రెండు రోజుల పాటు సాగే ఈ సాహిత్య సంబరాల్లో దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రముఖ రచయితలు, కళాకారులు, సంగీత నిపుణులు పాల్గొని తమ విభిన్న అనుభవాలను, ఆలోచనలను ఆసక్తికరంగా పంచుకున్నారు. వారు 'ఈనాడు'తో మాట్లాడారు.

సాహితీ కదంబం.. బాలల వినోదం

కథలు, సంగీతం, చిత్రకళల సమాహారంగా.. | ఆకట్టుకున్న 'వైజాగ్ జూనియర్ లిటరరీ ఫెస్ట్'



ఏఐ కంటే సొంత ఆలోచనే మిన్న..: సమాజంలో జరిగే రోజువారీ సంఘటనలు, వార్తలు, మనుషుల సంభాషణలే నా కథలకు అసలైన ముడిసరుకు. పిల్లల కోసం రాసే ప్రతి అక్షరం వారి మనసులపై బలమైన ముద్ర వేస్తుంది కాబట్టి రచయితలు సామాజిక బాధ్యతతో వ్యవహరించాలి. నేటి ఆధునిక యుగంలో ఏఐ (కృత్రిమ మేధ) కేవలం సమాచారాన్ని మాత్రమే అందించగలదు. కానీ, మనిషిలా స్వతంత్రంగా ఆలోచించలేదని గుర్తించాలి.
–విక్రమ్ ప్రకాశ్ జోషి, రచయిత



కుతూహలమే సృజనకు తొలిమెట్టు..: మన చుట్టూ జరిగే చిన్నచిన్న విషయాలను నిశితంగా గమనించడమే నా గీతలకు, కథలకు ప్రాణం పోస్తుంది. చిన్నారులలో సహజంగా ఉండే కుతూహలాన్ని చిన్నప్పటి నుంచే తల్లిదండ్రులు ప్రోత్సహించాలి. అలా చేస్తేనే వారు జీవితాంతం ప్రతి విషయాన్ని ప్రశ్నించే, సృజనాత్మకంగా ఆలోచించే వ్యక్తులుగా ఎదుగుతారు.
–మౌనిక, కార్టూనిస్టు, బెంగళూరు

సంగీతం.. గణితం కలిస్తే మస్తే: భారతీయ శాస్త్రీయ సంగీతమంటే పిల్లలల్లో భయం పోగొట్టి, ఆటపాటలతో చేరువ చేసేందుకు ప్రయోగాలను చేస్తున్నాం. 'సుర్ తాల్ ఆర్ మస్తీ' సంగీత పాఠశాల ద్వారా వివిధ వయసుల పిల్లలకు అర్థమయ్యేలా నాలుగు పుస్తకాలు రచించాను. సంగీతాన్ని కేవలం రాగాలకే పరిమితం చేయకుండా గణితం, స్టేజ్ ఫియర్ వంటి అంశాలతో ముడిపెట్టి ఆసక్తికరంగా నేర్పిస్తున్నాం.
–శ్యామా పనికర్, సంగీత నిపుణురాలు, ముంబై



ఫాంటసీ కథలతో కొత్త ప్రపంచం: ఫాంటసీ, సైన్స్ ఫిక్షన్ కథలు చిన్నారులను మరో అద్భుత ప్రపంచంలోకి తీసుకెళ్లడమే కాకుండా, సమాజంలోని అంశాలను ప్రశ్నించే తత్వాన్ని పెంపొందిస్తాయి. బహుభాషా సాహిత్యం చదవడం వల్ల విభిన్న సంస్కృతులు, కొత్త ఆలోచనా విధానాలు అలవడతాయి. మొబైల్ ఫోన్లు, టీవీలు, ఏఐ ప్రభావం పెరుగుతున్న తరుణంలో పిల్లలను పుస్తకాలు, కళల వైపు నడిపించడంలో ఇలాంటి సాహిత్యోత్సవాలు ఎంతో కీలకం. **–శ్వేత తనేజా, రచయిత్రి**



సీతారాంపురంలో విశాఖ మేయర్ తండ్రి అంత్యక్రియలు

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: విశాఖ మేయర్‌గా ఎన్నికైన ముక్కా శ్రావణి తండ్రి ముత్యాల నాయుడు అంత్యక్రియలు స్వగ్రామం విజయనగరం జిల్లా ఎల్.కోట మండలం సీతారాంపురంలో శనివారం నిర్వహించారు. ఈయన గుండెపోటుతో శుక్రవారం విశాఖలో మృతిచెందారు. ముత్యాల నాయుడుకు నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. వీరిలో విశాఖ మేయర్ విజేత శ్రావణి ఒకరు. ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి బాధిత కుటుంబీకులను పరామర్శించారు. మృతదేహానికి నివాళి అర్పించారు. 1989లో తెదేపాలో చేరిన ముత్యాలనాయుడు చివర వరకు ప్రజాసేవలో ఉన్నారు. విశాఖలో స్థిరపడ్డారు. ఆయన కుమారుడు కిషోర్ మాట్లాడుతూ తన తండ్రికి అనారోగ్య సమస్యలేవీ లేవన్నారు. మేయర్ ఎన్నికల్లో ఓటు వేశారని, చలాకీగా తిరిగి అందరినీ పలకరించారన్నారు.

మత్స్య సంపద పరిరక్షణకు తోడ్పాటు

నరసింగరావుపేట (అనకాపల్లి), న్యూస్‌టుడే: మత్స్యకారుల సంక్షేమం, అభివృద్ధితోపాటు మత్స్య సంపద పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలని ఆ శాఖ అధికారి ఎల్.వర్ధన్ కోరారు. కలెక్టరేట్‌లో శనివారం ప్రపంచ మత్స్యకార దినోత్సవం నిర్వహించారు. ఈ ఏడాది ప్రపంచ మత్స్య దినోత్సవ థీమ్ మార్పు కోసం ప్రజలకు సాధికారత - మత్స్య, ఆక్వా కల్చర్ రంగాల్లో యువత, మహిళలకు ఉపాధి అవకాశాల కల్పన అంశంపై వేడుకలు నిర్వహించినట్లు చెప్పారు. సహాయ అధికారి విజయ మాట్లాడుతూ మత్స్య సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యతలపై మత్స్యకారులపై ఉందన్నారు. చేపల వేట సాగించే పద్ధతులను అనుసరిస్తూ భావితరాలకు మత్స్య సంపదను అందజేయాలని సూచించారు. అనంతరం పీఎం మత్స్య సంపద యోజన కింద ఇద్దరు మత్స్యకారులకు ద్విచక్ర వాహనాలు అందజేశారు మత్స్యకార సంఘాల అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.



మత్స్యకారులకు అందించిన ద్విచక్ర వాహనాలతో ఆ శాఖ అధికారి వర్ధన్, సహాయ అధికారి విజయ

ఉమ్మడి సర్వీసు నిబంధనల అమలుకు కృషి

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులకు ఉమ్మడి సర్వీసు నిబంధనలు త్వరితంగా అమలయ్యేలా కృషి చేయనున్నట్లు ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులనాయుడు చెప్పారు. స్థానిక జడ్పీ పాఠశాలలో శనివారం స్కూల్ కాంప్లెక్సు సమావేశానికి హాజరయ్యారు. 58 ఏళ్లు దాటిన వారు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు, దివ్యాంగులకు ఎన్నికల విధులు లేకుండా చూడాలని కలెక్టర్‌ను కోరనున్నట్లు చెప్పారు. కొత్త వేతన సవరణ కమిషన్‌లో ఉపాధ్యాయులకు న్యాయం జరిగేలా చూస్తానన్నారు. పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు డి.జి.నాథ్, అసోసియేట్ జిల్లా అధ్యక్షుడు కె.వి.రమణ, మండల అధ్యక్ష, కార్యదర్శులు పరహాలనాయుడు, రమేష్ పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ శ్రీనివాసులనాయుడుకు వినతిపత్రం ఇస్తున్న ఉపాధ్యాయులు

నాతవరం: ఎన్నికల విధుల్లో మరణించిన సురేష్ కుటుంబాన్ని ఆదుకుంటానని ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులనాయుడు చెప్పారు. మృతుడి కుటుంబాన్ని శనివారం ఆయన పరామర్శించారు. ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని రూ.లక్ష అందజేశారు.

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డ కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032
అధీకృత అధికారి చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, హెచ్.నెం.14-1-2/బి, 2వ అంతస్తు, మెయిన్ రోడ్, మహారాణిపేట, విశాఖపట్నం-530002 మరియు
బ్రాంచ్ ఆఫీస్ : యన్ఎడి, వెబ్‌సైట్ : www.shriramfinance.in

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 లోని సెక్షన్ 13 (2) క్రింద డిమాండ్ ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో **'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్'** గా పిలువబడేది. ఎస్ఏఎల్‌టి బెంచ్-ii, చెన్నై, తేది.09-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా** తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డ్ కంపెనీ అయి ఉన్నాము మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు **యన్ఎడి నందు బ్రాంచి ఆఫీస్ చిరునామా : (డి.నెం.58-1-272/2, 2వ అంతస్తు, మహాలక్ష్మి కాంప్లెక్స్, యన్ఎడి కొత్త రోడ్, విశాఖపట్నం-530027)** కలిగి నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము.

ఋణగ్రహీతలు/ సహ-ఋణగ్రహీత(లు) / హామీదార్లు /దిగువ తెలుపబడిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి అర్థిక సహాయాన్ని వినియోగించుకున్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నప్పటికీ, గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించటలో అనేక సార్లు ఋణగ్రహీతలు/ హామీదార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 3 తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసుల స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా చెల్లింపు తేది వరకు నోటీసులలో తెలిపిన మొత్తంపై కాంట్రాక్టువల్ రేటున తదుపరి వడ్డీతోపాటు నోటీసులలో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు వగైరాలను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలకు/ హామీదారులకు/ తనఖాదారులను కోరుతూ సర్ఫేసీ చట్టం 2002 లోని సెక్షన్ 13 (2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీచేశారు.

సదరు విషయం గురించి వారికి తెలిసిన చివరి చిరునామాలకు పంపిన నోటీసులు అందకుండానే తిరిగి వచ్చాయి. కావున ఈ విషయం గురించి వారికి బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధిత చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

ఋణగ్రహీత(లు)/ సహ- ఋణగ్రహీత(లు)/ హామీదార్ల యొక్క పేర్లు :	
1) భీమనాధం మోహన్ రావు, తండ్రి : బి. వెంకట రావు, నివాసము : డి.నెం.14-209/1, గుండాల వీధి, మునిసిపల్ వాటర్ వర్క్స్ దగ్గర, తుమ్మపాల, అనకాపల్లి మండలం, అనకాపల్లి జిల్లా, ఆంధ్రప్రదేశ్-531032 **(ఋణగ్రహీత)**	
2) భీమనాధం నూకేష్, తండ్రి : బి. వెంకట రావు, నివాసము : డి.నెం.14-209/1, గుండాల వీధి, మునిసిపల్ వాటర్ వర్క్స్ దగ్గర, తుమ్మపాల, అనకాపల్లి మండలం, అనకాపల్లి జిల్లా, ఆంధ్రప్రదేశ్-531032 **(సహ ఋణగ్రహీత)**	
3) కంద్రేగుల మోహన్ రవి కుమార్, తండ్రి : కంద్రేగుల పోలినాయుడు, నివాసము : డి.నెం.16-4-60/ఎ, కోటవీధి, గవరపాలెం, నూకాంబిక గుడి దగ్గర, అనకాపల్లి విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-531032 **(హామీదారు)**	
NPA తేది	**07.09.2025**
డిమాండ్ నోటీసు తేది	**08.10.2026**
లోను ఋణం మొత్తం	**రూ.25,00,000/- (అక్షరాల ఇరవైఐదు లక్షల రూపాయలు మాత్రమే)**
లోను అగ్రిమెంట్ నెం.	**VIZATF2409200003**
ది.08.10.2026 నాటికి బకాయి మొత్తం	**రూ.26,28,591/- (అక్షరాల ఇరవై ఆరు లక్షల ఇరవై ఎనిమిది వేల ఐదు వందల తొంభైఒక్క రూపాయలు మాత్రమే)**

షెడ్యూలు స్థిరాస్తి వివరములు : లోను అగ్రిమెంట్ నెం. VIZATF2409200003 - అనకాపల్లి సబ్ రిజిస్ట్రార్ లోని దస్తావేజు నెం.18326/2024 ప్రకారం భీమనాధం మోహన్ రావు గారికి చెందిన తనఖాపుంచబడిన ఆస్తి వివరములు :
అనకాపల్లి జిల్లా, అనకాపల్లి సబ్-డిస్ట్రిక్ట్, అనకాపల్లి రెవెన్యూ డివిజన్, అనకాపల్లి జాయింట్ సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్ పరిధిలోని, అనకాపల్లి మండలం, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిమితులలో గల అనకాపల్లి గ్రామ లెక్కల ప్రకారం, ఆర్.ఎస్. వార్డు, బ్లాక్ నంబర్ 14, టి.ఎస్. నంబర్ 970, ప్రస్తుత 10వ వార్డులో, కొట్ని వీధికి దక్షిణం వైపున గల డోర్ నంబర్ 9-3-73 (పాత డోర్ నంబర్లు: 9-4-20, 21), అసెస్‌మెంట్ నంబర్ 1087010785 (పాత అసెస్‌మెంట్ నంబర్లు: 99/10, 6744/10) కలిగిన 103.13 చదరపు గజాలు లేదా 86.23 చదరపు మీటర్ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం. దీని కొలతలు మరియు హద్దులు: కొలతలు : **తూర్పు** వైపు : 66.3 అడుగులు లేదా 20.22 మీటర్లు, **దక్షిణ** వైపు : 14.0 అడుగులు లేదా 04.27 మీటర్లు, **పడమర** వైపు : 66.3 అడుగులు లేదా 20.22 మీటర్లు, **ఉత్తర** వైపు : 14.0 అడుగులు లేదా 04.27 మీటర్లు. హద్దులు: **తూర్పు:** ఈ ఆస్తికి మరియు గొంతిన రాములు గారి ఆస్తికి గల ఉమ్మడి గోడ, **దక్షిణం:** ఈ ఆస్తికి చెందిన 2 అడుగుల సందు మరియు ఆ తదుపరి కోరుకొండ నాయుడు మరియు ఆదినారాయణ గార్ల ఆస్తులు, **పడమర:** దారిని అయ్యన్న దొర గారికి విక్రయించిన స్థలం, **ఉత్తరం:** మున్సిపల్ రోడ్డు.

పైన చెప్పబడిన పరిస్థితుల దృష్ట్యా, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా భవిష్యత్ వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతోపాటు పైన తెలిపిన విధంగా బకాయి మొత్తాలను చెల్లించవల్సిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు, సహ ఋణగ్రహీతలు మరియు లేదా వారి హామీదారుల (వర్తించినచోట) కు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. లేనిచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 లోని సెక్షన్ 13 (4) క్రింద మరియు ఇందులో వర్తించు నిబంధనల క్రింద ఋణగ్రహీతలు మరియు తనఖా ఋణగ్రస్తుల యొక్క సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీనత చేపట్టడంతో కలుపుకొని సెక్యూర్డ్ అసెట్స్ మీద ఈ నోటీసు తేది నుండి 60 రోజుల అనంతరం తదుపరి చర్యలు చేపట్టబడును.
సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు, వ్రాత పూర్వక సమ్మతి లేకుండా నోటీసులో తెలిపిన అతని సెక్యూర్డ్ అస్సెట్స్‌ను అమ్మకం, లీజు లేదా మరేదేని రూపంలో ఏ ఋణగ్రహీత ఐదిలీ చేయరాదని గమనించగలరు.

ప్రదేశం: విశాఖపట్నం,
తేది: 08-10-2026

సం/- అధీకృత అధికారి,
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ప్రపంచ మేయర్ల సదస్సుకు ఎంపిక కావడం అదృష్టం

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ప్రపంచ మేయర్ల సదస్సుకి ఎలమంచిలి మున్సిపల్ ఫైర్‌పర్సన్‌గా ఎన్నికైన రమాకుమారి ఎంపిక కావడం అదృష్టమని ఎంపీ పురందేశ్వరి అన్నారు. పిళ్లా రమాకుమారి శనివారం రాజమహేంద్రవరంలో ఎంపీని మర్యాదపూర్వకంగా కలిసి, సన్మానించారు. ఎంపీ రమాకుమారిని అభినందించారు. వరుసగా మూడుసార్లు మున్సిపల్ ఫైర్‌పర్సన్‌గా ఎన్నికై రికార్డు నెలకొల్పారన్నారు. మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఆమె వెంట పలువురు భాజపా నాయకులు ఉన్నారు.



ఎంపీ పురందేశ్వరికి పండ్లు అందజేస్తున్న రమాకుమారి

డీఎస్సీ అభ్యర్థులకు ఆన్‌లైన్‌లో ఉచిత శిక్షణ

కలెక్టరేట్, న్యూస్‌టుడే: టెట్ ఉత్తీర్ణత సాధించి డీఎస్సీకి సిద్ధమవుతున్న వెనుకబడిన తరగతుల విద్యార్థులకు తీపికబురు. జిల్లాలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆన్‌లైన్‌లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఆ శాఖ అధికారిణి శ్రీదేవి శనివారం తెలిపారు. ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్ పరీక్షలకు అర్హులైన బీసీ అభ్యర్థులు ఈ నెల 26లోగా దరఖాస్తు చేయాలని సూచించారు. బయోడేటాతోపాటు పదో తరగతి మార్కుల జాబితా, ఇంటర్, డిగ్రీ, టీటీసీ, బీఎడ్, టెట్‌లో అర్హత సాధించిన మార్కుల జాబితా, కుల, ఆదాయ ధ్రువపత్రాలు రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలతో దరఖాస్తు చేయాలన్నారు. వివరాలకు వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికారత శాఖ జిల్లా కార్యాలయంలో/ 98858 45743, 94949 78777 నంబర్లలో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

బాక్సింగ్‌లో మౌనికకు స్వర్ణం

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: విశాఖపట్నంలోని స్వర్ణభారతి స్టేడియంలో శనివారం రాష్ట్ర స్థాయి మహిళా బాక్సింగ్ పోటీలు జరిగాయి. రాష్ట్ర బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ పోటీల్లో నర్సీపట్నంకు చెందిన మౌనిక సత్తా చాటి స్వర్ణ పతకం అందుకుంది. డిసెంబరులో మహారాష్ట్రలో జరగనున్న జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననుందని శాప్ కోచ్ అబ్బు చెప్పారు.



ధ్రువపత్రం అందుకుంటున్న మౌనిక

షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని జార్జి క్లబ్‌లో శనివారం రాత్రి రాష్ట్రస్థాయి ఓపెన్ మెన్స్ డబుల్ షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభమయ్యాయి. రెండు రోజుల పాటు జరగనున్న ఈ పోటీలను మాజీ ఎంపీ డాక్టర్ సత్యవతి, విష్ణుమూర్తి దంపతులు ప్రారంభించారు. పోటీలకు 24 జట్లు హాజరయ్యాయి. క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు దాడి బుజ్జి, కొణతాల మురళీకృష్ణ పాల్గొన్నారు.

ముత్యాలమ్మపాలెంలో పూడిమడక ఓటర్లు

రెండు మండలాల అధికారుల విచారణ

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: పరవాడ మండలంలోని ముత్యాలమ్మపాలెం ఓటరు జాబితాలో పూడిమడకకు చెందిన 300 మంది ఓటర్లు ఉన్నారనే విషయంపై అధికారులు విచారణ చేపట్టారు. ముత్యాలమ్మపాలెం నుంచి సర్పంచి అభ్యర్థిగా పోటీలో ఉన్న ఒకరు దీనిపై కలెక్టర్ విజయకృష్ణన్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాలతో అచ్యుతాపురం తహసీల్దార్ శ్రీను, అచ్యుతాపురం, పరవాడ ఎంపీడీఓలు మల్లికార్జునరావు, శ్రీనివాసరావు శనివారం పూడిమడక సచివాలయంలో ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించారు. ఇప్పటి వరకు 40 మంది పూడిమడకకు చెందిన ఓటర్లు ముత్యాలమ్మపాలెంలో ఉన్నట్లు గుర్తించారు. దీనిపై క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సిబ్బందికి అధికారులు సూచించారు.

నేడు తిరువణ్ణామలైకి ప్రత్యేక రైలు

విశాఖపట్నం: కార్తిక పౌర్ణమి సందర్భంగా విశాఖపట్నం నుంచి తిరువణ్ణామలై (అరుణాచలం)కి ప్రత్యేక రైలు నడపనుంది. 'విశాఖ - తిరువణ్ణామలై (08579) ప్రత్యేక రైలు ఆదివారం రాత్రి 11.50 గంటలకు విశాఖ నుంచి బయలుదేరి 23న సాయంత్రం 5.50 గంటలకు తిరువణ్ణామలై చేరుతుంది. తిరుగు ప్రయాణంలో 23న రాత్రి 9 గంటలకు బయలుదేరి 24న మధ్యాహ్నం 2 గంటలకు విశాఖ చేరుకుంటుంది. ఈ రైలును కొనసాగించాలని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కోరినట్లు భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ పేర్కొన్నారు.

తొలుత తిరస్కరణ.. తర్వాత ఆమోదం

రాంబిల్లి, న్యూస్‌టుడే: పంచాయతీ ఎన్నికలకు సంబంధించి శనివారం నామినేషన్ల పరిశీలనలో మండలంలో మురకాడ సర్పంచి అభ్యర్థిగా వైకాపా మద్దతుతో బరిలోకి దిగిన బొద్దపు అప్పన్నదొర నామినేషన్‌ను తిరస్కరించడంపై వివాదం చోటు చేసుకుంది. అతనిపై గతంలో కేసులున్నా.. అఫిడవిట్‌లో పేర్కొనలేదని తెదేపా మద్దతుదారులు అభ్యంతరం తెలపడంతో అప్పన్నదొర నామినేషన్‌ను తిరస్కరిస్తున్నట్లు ఆర్ఓ చ